RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 99 పేజీలు : 6శనివారం 14 సెప్టెంబర్2024 | Digital Edition

## కేదార్ నాథ్ లో చిక్కుకున్న తెలుగు యాత్రికులు




**మన సాక్షి గొంతుక డెస్క్**

కేదార్ నాథ్ లో చిక్కుకున్న తెలు యాత్రికులను సురక్షితంగా తీసుకువస్తామని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు. ఎవరూ భయపడవద్దని.. నేనున్నానని అభయం ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడుతున్నామని ఈ లోగా వారికి ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉత్తరాఖండ్ ప్రభుత్వ సహకారాన్ని కోరామని అన్నారు. భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో ఉత్తరాఖండ్లోని కేదార్నాథ్ నలుగురు ఏపీ, తెలంగాణ యాత్రికులు చిక్కుకున్నారు. ఈ నెల 11 నుంచి అక్కడే నిలిచి పోయారు.

ఏపీ, తెలంగాణ నుంచి సదరన్ ట్రావెల్స్ ద్వారా 18 మంది కేదార్ నాథ్ వెళ్లారు. కేదార్నాథ్ దర్శనం తర్వాత వీరిలో 14 మంది తిరుగు పయనం అమయ్యారు. విజయనగరానికి చెందిన శ్రీనివాసరావు, హేమలత, సుధాకర్ కేదార్నాథ్లోనే చిక్కుకుపోయారు. వీరితోపాటు తెలంగాణ నిజామాబాద్ జిల్లాకు చెందిన మరో ఇద్దరు కూడా వర్షాలు, తీవ్రమైన చలి కారణంగా ఇబ్బందులు పడుతున్నారు. 7:00హేమలత, సుధాకర్ కేదార్నాథ్లోనే చిక్కుకుపోయారు. వీరితోపాటు తెలంగాణ నిజామాబాద్ జిల్లాకు చెందిన మరో ఇద్దరు కూడా వర్షాలు, తీవ్రమైన చలి కారణంగా ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయం తెలిసి ఏపీ మంత్రి లోకేష్ స్పందించారు.వీరిని తరలించేందుకు హెలికాప్టర్లను ఏర్పాటుచేయాలని విజయనగరం ఎంపీ అప్పలనాయుడువిజ్ఞప్తి చేశారు. కేదార్నాథ్ ఉన్న యాత్రికులతో ఎంపీఫోన్లో మాట్లాడారు. అధికారులతో మాట్లాడామనిధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. యాత్రికులఇబ్బందులపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకూడా స్పందించారు. కేదార్ నాథ్ లో చిక్కుకున్నవిజయనగరం వాసులను సురక్షిత ప్రాంతాలకుతరలించాలని ఆదేశించారు. ప్రస్తుతం తాము సేఫ్ జోన్ఉన్నామని బాధితులు సమాచారం ఇచ్చారు.

## ధ్వంసమైన రోడ్ల మరమ్మతులపై దృష్టి



**మన సాక్షి గొంతుక డెస్క్**

వర్షాలు.. వరదలతో ధ్వంసమైన రోడ్ల మరమ్మతులపై దృష్టి సారాలించాలని ఆదేశించారు ముఖ్యమంత్రి చంద్రబాబు . అమరావతి సచివాలయంలో నేడు ఆయన జు ఆర్ అండ్ బీ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ, వరదలకు ధ్వంసమైన రోడ్ల మరమ్మత్తులపై దృష్టి సారించాలన్నారు.. మొత్తం ఎన్ని కిలో మీటర్ల మేర రోడ్లు దెబ్బ తిన్నాయనే విషయంపై ఆరా తీశారు.. దీనికి రాష్ట్రవ్యాప్తంగా 4 వేల కిలో మీటర్లకు పైగా రోడ్లు దెబ్బ తిన్నాయన్న సీఎం దృష్టికి తీసుకెళ్లారు అధికారులు.. దీంతో ప్రాధాన్యాతల వారీగా దెబ్బతిన్న రోడ్లకు రిపేర్లు చేయాలని చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు..అనంతరం వరద ప్రభావిత ప్రాంతాల్లో నష్టం అంచనా కార్యక్రమంపై రివ్యూ నిర్వహించారు సీఎం. అది ముగిసిన వెంటనే విజయవాడ కలెక్టర్ కార్యాలయానికి వెళ్లారు... వరద బాధితుల సాయంలో భాగంగా బ్యాంకర్లు, ఇన్ స్యూరెన్స్ ఏజెన్సీల ప్రతినిధులతో మాట్లాడారు.. వేలాది వాహనాలు దెబ్బతిన్న నేపథ్యంలో బీమా ఏజెన్సీలు త్వరతగతిన బీమా క్లైమ్ లు సెటిల్ చేయాలని కోరారు..

## సచ్చి పోయిన పార్టీని బ్రతికించడం కోసం నాటకాలు



**మన సాక్షి గొంతుక డెస్క్**

ప్రజల మధ్య ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యాఖ్యాలు చేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కనీసం సర్పంచ్ పదవికి కూడా అనర్హుడంటూ విమర్శించారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.. అతడు చేసిన చేసిన వ్యాఖ్యలకు కెసిఆర్ నైతిక బాధ్యత వహిస్తూ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, తాను బీఆర్ఎస్ ఎమ్మెల్యేని అని అరికెపూడి గాంధీ ఇప్పటికే చెప్పారని అంటూ సచ్చి పోయిన పార్టీని బ్రతికించడం కోసం నాటకాలు అడుతున్నారు అంటూ బిఆర్ఎస్ పార్టీపై మండిపడ్డారు..అరికెపూడి వివాదంలో కౌశిక్ రెడ్డి తలదూర్చడం ఏమిటంటూ ప్రశ్నించారు.. ఆంధ్రప్రాంత ప్రజల్ని తిట్టడం బీఆర్ఎస్ విధానామా ‘ అని కెసిఆర్ ను నిలదీశారు.. ఎపి వాళ్లు లేకుటే బీఆర్ఎస్కు ఇన్ని సీట్లు వచ్చేవా? అని మంత్రి ప్రశ్నించారు... హైదరాబాద్ ఇమేజ్ ని దెబ్బ తీయాలనేది వాళ్ల ఉద్దేశమని, కాంగ్రెస్ శ్రేణులు వారి వలలో పడకుండా సంయమనం పాటించాలని కోరారు.

## పనేమీ లేకపోవడంతో కేంద్రంపై కేటీఆర్ ఆరోపణలు



**మన సాక్షి గొంతుక డెస్క్**

తెలంగాణలో అధికారం కోల్పోవడంతోబీఆర్ఎస్ నేతలు గందరగోళానికి గురవుతున్నారని అన్నారు బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్. పని పాట లేక కేంద్రంలో కేటీఆర్ ఏదో ఒక ఆరోపణ చేస్తున్నారని మండిపడ్డారు.బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఓడిపోవడంతో కేటీఆర్ ఆందోళనలో ఉన్నారు. అందుకే నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా.. హిందీ కూడా నేర్చుకుంటే బాగుంటుంది అని ప్రజలకు ఒక సూచన చేశారు. దాన్ని తప్పు పడుతూ కేటీఆర్ ట్వీట్ చేశారు. పనేమీ లేకపోవడంతో కేంద్రంపై కేటీఆర్ ఏదో ఒక ఆరోపణ చేయాలని ట్వీట్ చేశారు.

## చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం



**మన సాక్షి గొంతుక డెస్క్**

చంద్రబాబు ప్రభుత్వ నిర్లక్ష్యంతో విజయవాడఏమాదిరిగా అతలాకుతలం అయ్యిందో.. అదే తరహాలో ఏలేరు రిజర్వాయర్ రైతులను ముంచేసిందని వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అన్నారు. పిఠాపురం నియోజకవర్గ పరిధిలో ఏలేరు ముంపు గ్రామాల్లో ఆయన పర్యటించారు. అనంతరం రమణక్కపేటలో ఆయన మీడియాతో మాట్లాడారు.“ఏలేరు రిజర్వాయర్ వాటర్ మేనేజ్మెంట్ విషయంలో చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహించింది. వరదనీటి నియంత్రణలో పూర్తిగా విఫలయం అయ్యారు. భారీగా వర్షాలు పడతాయని రాష్ట్ర ప్రభుత్వానికి వాతావరణ శాఖ నుంచి ఆగష్టు 31వ తేదీనే సమాచారం అందింది. అయినా కూడా ప్రభుత్వం పట్టించుకోలేదు.. ప్రజలను అప్రమత్తం చేయలేదు. ఇలాంటి అలర్ట్ రాగానే ప్రభుత్వం సమీక్ష చేయాలి. ముందస్తు చర్యలు తీసుకోవాలి. రెవెన్యూ, హోం, ఇరిగేషన్ సెక్రటరీలతో సమీక్ష జరపాలి. కానీ, చంద్రబాబు కనీసం కలెక్టర్లతో కూడా రివ్యూ చేయలేదు. ఆయనకు ఏమాత్రం మానవతా విలువలు ఉంటే ఒక స్పెషల్ ఆఫీసర్ను నియమించేవారు..వచ్చే వరదకు అనుగుణంగా ఏలేరు రిజర్వాయర్లో ఫ్లడ్ కుషన్ ఉంచుకోవాలి. ప్రభుత్వానికి ఇంత సమాచారం ఉన్నా తగిన చర్యలు తీసుకోలేదు. ఫ్లడ్ కుషన్ మేనేజ్మెంట్ను చేయలేదు. ఏలేరు పూర్తిస్థాయి సామర్థ్యం 24 టీఎంసీలు అయితే, ఆగష్టు 31 నాటికే దాదాపుగా 18 టీఎంసీలు ఉంది. సెప్టెంబరు 1 నాటికి 9,950 క్యూసెక్కుల ఇన్లో ఉంది. ఏలేరు ఔట్లో కాల్వ కెపాసిటీ 14వేల క్యూసెక్కులు కాబట్టి, వచ్చిన నీరు వచ్చినట్టు వదిలేయాలి.

## మాజీ హెూం శాఖ మంత్రి సుశీల్ కుమార్ షిండే ను

# కలిసిన సింగపురం ఇందిరా

**మన సాక్షి గొంతుక లింగాల గణపురం న్యూస్ సెప్టెంబర్ 13**



మహారాష్ట్రలోని సోలాపూర్ లో కేంద్ర మాజీ హెూం శాఖ మంత్రి శ్రీ సుశీల్ కుమార్ షిండే గారిని శ్రీమతి ఉజ్వల సుశీల్ కుమార్ షిండే గారిని మరియు వారి కుమార్తె సోలాపూర్ లోక్ సభ సభ్యురాలు ప్రణితి సుశీల్ కుమార్ షిండే గారిని మర్యాదపూర్వకంగా కలిసిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ టి పి సి సి ప్రధాన కార్యదర్శి శ్రీమతి సింగపురం ఇందిర

# ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**ఐ.ఎన్.టీ.యూ.సి అనుబంధ సంఘం ఆశా వర్కర్ల రాష్ట్ర అధ్యక్షురాలు మైముద**



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

ఆశ వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలని ఐ.ఎన్.టి.యూ.సి అనుబంధ సంఘం ఆశా వర్కర్ల రాష్ట్ర అధ్యక్షురాలు మైముద ఆధ్వర్యంలో హైదరాబాద్ హెల్త్ కమిషనర్ ను కలిశారు.ఈ సందర్భంగా మైముద మాట్లాడుతూ ఆశా వర్కర్లు టార్గెట్ పనులతో అనారోగ్యానికి గురవుతున్నారని,ఆశ లతో లెప్రసీ,ఎన్.సి.డి,ఎన్.డి.డి, జర,సర్వేలు చేయిస్తున్నారు,కానీ దానికి సంబంధించిన బిల్లులు మాత్రం ఇవ్వడం లేదని దీనికి తోడు ఏ.ఎన్.సి టార్గెట్,ఏ.ఎన్.సి టార్గెట్ పూర్తి చేయకపోతే అధికారులతో ఒత్తిడి ఉంటున్నదని పనికి తగ్గ పారితోషకం ఇస్తూ ప్రతి పని ఆశా వర్కర్లతో చేయిస్తున్నారు.కాబట్టి ఫిక్స్ జీతం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు కల్పించాలని అలాగే ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న బిల్లులు,ఆశా లకు ఇస్తామన్న రిజిష్టర్లు, యూనిఫాం త్వరితగతిన ఇవ్వాలని గ్రామ పరిదిలో ఉన్న ప్రజలకు ప్రతి గర్భిణీ కీ ఆశా ఆరోగ్య సేవలు అందిస్తుంది.కాబట్టి ఏ.ఎన్.సి టార్గెట్ రద్దు చేయాలని కమిషనర్ ను కలిసి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దార్న శ్రీదేవీ,ప్రధాన కార్యదర్శి రజిత, శోభా,మంజుల,రాజమణి, ప్రేమలత,కవిత, సుజాత,తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రజాస్వామ్యంపై రాహుల్ గాంధీ అర్ధరహిత వ్యాఖ్యలు సిగ్గుచేటు

**బీజేపీ జనగామ మండల అధ్యక్షుడు లద్దునూరి మహేష్ యాదవ్**



**మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:**

అమెరికా పర్యటనలో దేశ ప్రజాస్వామ్యంపై రాహుల్ గాంధీ అర్ధరహిత వ్యాఖ్యలు సిగ్గుచేటని బీజేపీ జనగామ మండల అధ్యక్షుడు లద్దునూరి మహేష్ యాదవ్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని మోదీ నేతృత్వంలో దేశంసుభిక్షంగా ఉంది,కానీ అవగాహన లేకుండా దేశ ప్రజాస్వామ్యంపై రాహుల్ గాంధీ అర్ధరహిత వ్యాఖ్యలు చేయడంసిగ్గుచేటన్నారు.విదేశీ పర్యటన మోజులో ఏం మాట్లాడుతున్నారోఆయనకే తెలియడం లేదన్నారు.భారత దేశసంస్కృతి,సంప్రదాయాలను విమర్శిస్తూ,జాతి ఐక్యతను దెబ్బతీసే విధంగా మాట్లాడడం,ప్రాంతీయవాదాన్ని రెచ్చగొట్టే ఆలోచన,కుట్రతో భారతీయులనుఅవమానపరిచే విధంగా మాట్లాడడం,భారతీయులతో పాటు యావత్ ప్రపంచం గమనించింది.భారతభారతీయ పౌరులను ఉద్దేశించి రాహుల్ గాంధీ విదేశీ వేదికలకపై మాట్లాడటం బాధాకరం.దీనిని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నది.ఇప్పటికైనా రాహుల్ గాంధీ పిల్ల చేష్టలు,వెకిలిచేష్టలు మానుకోవాలని,రాహుల్ గాంధీ లాంటివారుభారతదేశానికి ప్రమాదకరమన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధికి 50లక్షలు విరాళంగా అందించిన నందమూరి బాలకృష్ణ

**మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో**



తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి అగ్ర నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, 50లక్షల రూపాయల విరాళం అందించారు. బాలకృష్ణ తరపున వారి కూతురు తేజస్విని సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి విరాళం చెక్కును అందజేశారు. సహాయ కార్యక్రమాల్లో ప్రభుత్వానికి అండగా నిలిచి విరాళం అందించిన వారిని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు. సీఎం గారితో పాటు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, క్రీడల సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి ఉన్నారు.

# ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సంతృప్తి

**కార్పొరేటర్, బీఎంసీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్ బడంగ్పేట్ లో పలు వినాయక మండపాలలో పూజ, అన్నదాన కార్యక్రమాలు**



**మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో**

ఆధ్యాత్మిక కార్యక్రమాలతోనే సంతృప్తి లభిస్తుందని కార్పొరేటర్, బీఎంసీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్ అన్నారు. శుక్రవారం,బడంగ్పేట్ డివిజన్ లో పలు వినాయక మండపల్లో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్న పట్టణంలోని పలు వార్డులలో గణేష్ మండపాల వద్ద పర్యటించి పూజలు అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. గణేష్ మండపాలలో పూజ, అన్నదాన కార్యక్రమంలోపాల్గొన్నారు.గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మాతృశ్రీ నగర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం మరియు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు మరియు చంద్ర విహార్ కాలనీలో పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్పొరేటర్ గారికి శాలువాలతో సత్కరించారు. ఈ యొక్క కార్యక్రమంలో కాలనీలా ప్రెసిడెంట్లు, అసోసియేషన్ సభ్యులు, హర్షవర్ధన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, అమడపురం రాజు గౌడ్, ఎన్. శ్రీనివాస్, రవీందర్ గౌడ్, రమేష్ రెడ్డి, కొండల్ రెడ్డి, నాగరాజు, వర్మ, నరేష్, రూప్ సింగ్, శ్రీనివాస్ చారి,బడంగ్పేట్ 28వ వార్డు కాలనీ పెద్దలు యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా తెలంగాణవాదులు కలిసి రావాలి



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/యాధాద్రి భువనగిరి:**

యాదాద్రి భువనగిరి జిల్లా పేరును తెలంగాణ మలి ఉద్యమ నేత జిట్టా బాలకృష్ణారెడ్డి జిల్లాగా మార్చాలని యువజన సంఘాల నాయకులు సేవర్తి మధు ప్రభుత్వాన్ని కోరారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు లో కీలక పాత్ర పోషించిన ఉద్యమ నేత బాలకృష్ణారెడ్డి గారు అన్నారు.తెలంగాణ కోసం తన ఆస్తులన్నీ ధారపోశారని,తెలంగాణ సంబరాల పేరుతో భువనగిరి ఖిల్లా కు లైట్లు వేసిన ఘనత నిజాం కాలేజీలో,ఢిల్లీలో మన యాస,భాష తెలంగాణ సాంస్కృతిని ప్రపంచానికి చాటిన వ్యక్తిని అని గుర్తు చేశారు.ఉద్యమంలో జిట్టా బాలకృష్ణ రెడ్డి గారిని వాడుకొని ప్రతి ఒక్కరు మోసం చేశారని ఆవేదం వ్యక్తం చేశారు.1992లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆదిలాబాద్ నుండి శ్రీకాకుళం వరకు రాష్ట్రస్థాయిలో యువజన సంఘాల సమితి ఏర్పాటు చేసి పదివేల సంఘాలను ఒకే వేదిక తీసుకొచ్చిన యువ కెరటం.. జిట్టా బాలకృష్ణారెడ్డి సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం 2005లో జాతీయ ఉత్తమ యువజన సేవా పురస్కారం అందించింది.పేద విద్యార్థుల చదువుకై 1.30 కోట్లతో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం నిర్మించారు,మధ్యాహ్న భోజనం కూడా పెట్టించారు.2005 లో మూసి ప్రక్షాళన కోసం దాదాపు 200 కిలోమీటర్ల పాదయాత్ర చేశారు.2006 లోనే ఫ్లోరైడ్ రహిత సమాజం కోసం వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేశారని అన్నారు.నిమ్స్ కోసం మూడు రోజులు జైలుకు వెళ్లాడు.బునాది గాని కాలువ, పిలాయిపల్లి కాల్వ,బోల్లపల్లి కాలువ నిర్మాణం పూర్తి చేయవలసిందిగా ధర్నాలు దీక్షలు,ఉద్యమాలు చేపట్టారు.జిట్టా బాలకృష్ణారెడ్డి జిల్లాగా మార్చడం కోసం పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు సహకారం అందించగలరని కోరారు అలాగే జిల్లా కేంద్రంలో ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి అన్నారు.ఆయన సేవలను గుర్తింపుగా జిట్టా బాలకృష్ణారెడ్డి జిల్లాగా మార్చాలని ప్రభుత్వాన్ని కోరారు.

## రక్తంలో జరిగే మార్పులను గమనించుకుంటూ

# "తగు జాగ్రత్తలు తీసుకోవాలి"

**-సికేఎం గవర్నమెంట్ కళాశాలలో జువాలజీ విభాగంలోఎండో క్రైన్ గ్రంథుల మీద ఎక్స్టెన్షన్ లెక్చర్**

**-ముఖ్య అతిథిగా పరకాల గవర్నమెంట్ కళాశాల జువాలజీ అధ్యాపకుడు డాక్టర్ భీమ్ రావు**



**వరంగల్, సెప్టెంబర్ 13 (మన సాక్షి గొంతుక):**

జోవాలజీ విభాగము లో తృతీయ సంవత్సరం విద్యార్థులకు పరకాల గవర్నమెంట్ కళాశాల జువాలజీ అధ్యాపకుడు డాక్టర్ భీమ్ రావు అంతస్రావిక గ్రంథుల పైన అవి విడుదల చేసే హార్మోన్ల పైన వాటి యొక్క విధులపై ఎక్స్టెన్షన్ లెక్చర్ ఇవ్వడం జరిగింది. ఒకవేళ అవి స్రవించే విధానంలో మార్పులు గనుక జరిగితే వచ్చే ఇబ్బందులు తగు జాగ్రత్తలు తెలపడం జరిగింది. ముఖ్యంగా ఆడవారిలో థైరాయిడ్ గ్రంధి స్రవించే థైరాక్సిన్ హార్మోన్ నియంత్రణలో లేకుండా ఉండడం వలన అనేక మంది ఇబ్బంది పడడం చూస్తున్నామని, కావున ఈ గ్రంధులు మన నియంత్రణలో ఉండాలంటే శారీరక శ్రమ అవసరమని తెలియజేయడం జరిగింది. ఎప్పటికప్పుడు రక్తంలో జరిగే మార్పులను గమనించుకుంటూ.. తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి శశిధర్ రావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ధర్మారెడ్డి, కెప్టెన్ డాక్టర్ పి సతీష్ కుమార్, లైబ్రరీ అనిల్, మరియు తృతీయ సంవత్సరం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులను అరెస్టు.

**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం**




జనగామ జిల్లా బచ్చన్నపేటహుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై జరిగిన దాడి మరియుజనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి నిహౌజ్ ఆరెస్ట్ చేసిన దాన్ని ఖండించినందుకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అనుచరులను ముందస్తు అరెస్టు చేసిన బచ్చన్నపేట పోలీసులు, పిఎసిఎస్ చెర్మెన్ పులిగిల్ల పూర్ణచందర్, యూత్ మండల అధ్యక్షుడు వద్దేపల్లి ఉపేందర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు గంధమల్ల నరేందర్ ,కోఆప్షన్ నెంబర్, ఎండి షబ్బీర్ , సోషల్ మీడియా మండల కన్వీనర్ పడిగల కరుణాకర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఎండి జావిద్, టౌన్ సోషల్ మీడియా కన్వీనర్ మచ్చ సతీష్, బొడిగం గోవర్ధన్ రెడ్డి , తప్పెట్ల వినోద్ కుమార్ లను అరెస్టు చేశారు, అనంతరం మీరు మాట్లాడుతూ ఇది ముమ్మాటికీ ప్రభుత్వం బిఆర్ఎస్ నాయకుల పైన కాంగ్రెస్ చేస్తున్న కుట్ర అని అన్నారు.

# ఆర్ కృష్ణయ్యనుకలిసిన సందీప్.



**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**

జనగామ జిల్లా బచ్చన్నపేటజాతీయ బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ క్రిష్ణయ్య జన్మదినం సందర్భంగా వారి స్వగ్రుహం నందు జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మచ్చ సందీప్ కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు,

## మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ హౌస్ అరెస్ట్

**కేశంపేట మండలం బీఆర్ఎస్ తాజా మాజీ సర్పంచులు, నాయకులు ముందస్తు అరెస్టు**

**మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి బ్యూరో**



బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మధ్య నెలకొన్న వివాదంలో నేడు అరికెపూడి గాంధీ



ఇంటి ముట్టడి కార్యక్రమంలో భాగంగా షాద్నగర్ మాజీ శాసనసభ్యులు అంజయ్య యాదవ్ గారినీ, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, కొత్తూరు మున్సిపల్ చైర్మన్ దేవేందర్ యాదవ్, కొత్తపేట, కేశంపేట,అల్వాల్, ఇప్పలపల్లి తాజా మాజీ సర్పంచులు కామ్లేకార్ నవీన్ కుమార్, తలసాని వెంకటరెడ్డి, తిరుమల్ రెడ్డి శ్రీనివాస్, తోట ఆంజనేయులు, కొఆప్షణ్ సభ్యులు జమాల్ ఖాన్, కొత్తపేట తాజా మాజీ ఉప సర్పంచ్ నరేష్ యాదవ్, నాయకులు సాజిత్, రాజేందర్, తదితరులను సిఐ సత్యనారాయణ, ఎస్ఐలు రాజ్ కుమార్, కృష్ణ వారి సిబ్బందితో కలిసి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఏక్లాస్ ఖాన్ పేట నివాసంలో ముందస్తు అరెస్టు చేశారు.

# సీతారాం ఏచూరి మృతి సిపిఎం పార్టీ ఉద్యమానికి తీరని లోటు.

**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**



బచ్చన్నపేటలోని అతిథి గృహంలో సిపిఎం పార్టీ ఆల్ ఇండియా కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి సంతాపంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, అనంతరం జరిగిన సంతాప సభకు సిపిఎం పార్టీ బచ్చన్నపేట మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అధ్యక్షతన ముఖ్య అతిథి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు సుంచు విజేందర్ మాట్లాడుతూ సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి దేశానికి సిపిఎం పార్టీ ఉద్యమాలకు తీరని లోటు అని అన్నారు, సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుండి అనేక ప్రజా ఉద్యమాలలో పాల్గొని సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎదిగారని సిపిఎం పార్టీ ఉద్యమాలను వామపక్ష ఉద్యమాలను చేయడంలో ఆయన కీలక పాత్ర వహించండి అలాగే 2005 నుండి 2017 వరకు రాజ్య సభ సభ్యునిగా పార్లమెంటులో తన గలాన్ని విప్పి ప్రజలకు ఉపయోగపడేటువంటి చట్టసభలో చట్టాలు చేసే దాంట్లో కీలకమైనటువంటి పాత్ర పోషించి ప్రజలలో తనదైన ముద్రను వేసుకున్నడని అటువంటి గొప్ప మేధావి లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బండ కింది బాల నారాయణ రావుల రవీందర్ రెడ్డి మిన్నలపురం ఎల్లయ్య, రవీందర్ రెడ్డి, రామగళ్ళ అశోక్ ,బైరగోని బలరాములు, అన్నేబోయిన శ్రీనివాస్, తాడెం రాములు, అన్న బోయిన రాజు, గోలకొండ రాజు, బోదాసు సుధాకర్, పొన్నాల రాజవ్వ, చుక్కం సులోచన, గోల్కొండ ఈదమ్మ ,గంధమాల నవనీత ,కర్ర మమత, నిర్మల లక్ష్మి రాణి ,కవిత శైలజ, అంజమ్మ, పోచమ్మ ,పాకాల కవిత, కొలుగూరి సులోచన, శ్రీలత తదితరులు పాల్గొన్నారు .

# 23న జరిగే ఏఐటీయూసీ రాష్ట్ర సెమినార్ విజయవంతం చేదాం

**రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి చంద్రయ్య కార్మికులకు పిలుపు**

**మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి బ్యూరో**




ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు సెప్టెంబర్ 23 మరియు 24 తేదీలలో శంషాబాద్ లో జరుగుతున్నాయి సెప్టెంబర్ 23న తుక్కుగూడలో జరిగే ఏఐటీయూసీ రాష్ట్ర సెమినార్ ను కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి చంద్రయ్య పిలుపునిచ్చారుశుక్రవారం నాడు రాజేంద్రనగర్ ఏ ఆర్ దేవరాజు భవన్ లో జరిగిన ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారుమన ఆర్థిక విధానం ప్రజల కోసమా లేదా లాభాల కోసం మానే అంశం పైన ఏఐటియుసి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి సెమినార్ తుక్కుగూడలో ఏర్పాటు చేస్తున్నట్లు దీనికి ముఖ్య వక్త ప్రొఫెసర్ కె నాగేశ్వర్ వస్తున్నారు అని ఆయన తెలిపారుసంస్థల పైన సమాజం పైన మంచి అవగాహన కలిగిన ప్రొఫెసర్ నాగేశ్వర్ ఈ అంశం పైన అనార్కలంగా మాట్లాడు తారని ఆయన తెలిపారుఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు జరగడం చాలా సంతోషమని ఈ సమావేశాలను జిల్లాలో విజయవంతం చేయడానికి ఏఐటీయూసీ నాయకులు కార్యకర్తలు సంసిద్ధంగా ఉండాలని ఆయన కోరారు జిల్లావ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని గోడ రాతలు పత్రిక ప్రకటనలు విరివిగా ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారుజిల్లాలో రాబోయే కాలంలో ఏఐటియుసిని అభివృద్ధి చేయడానికి ఈ కౌన్సిల్ సమావేశాలు ఎంతగానో దోహదపడతాయని ఆయన తెలిపారు ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి దత్తు నాయక్ కే చంద్ యాదవ్ వనంపల్లి జైపాల్ రెడ్డి ఎస్ మల్లేష్ వడ్ల సత్యనారాయణ జిల్లా ఉపాధ్యక్షులు టి నరసింహారెడ్డి హరి సింగ్ నాయక్ ఆర్టీసీ వెంకన్న దాసరి ప్రసాద్ సక్రు నాయక్ మద్దిలేటి రాములు గౌడ్ శ్రావణ్ కుమార్ కేతరాజు నరసింహ నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రతి రైతుకు రూ:2 లక్షల రుణమాఫి అమలు చెయ్యాలి

**-హక్కు పత్రాలున్న రైతులకు బ్యాంక్ రుణలివ్వాలి**

**-సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.**

**మన సాక్షి గొంతుక, సెప్టెంబర్ 13. (చెన్నూర్)**



కోటపల్లి మండలం రొయ్యల పల్లి గ్రామ సిపిఎం శాఖ మహాసభ కావిరి రాజబాబు అధ్యక్షతన ఈ రోజు సమావేశం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా సంకె రవి సీపీఎం జిల్లా కార్యదర్శి. ఏర్మా పున్నం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొడెంకి చందు జిల్లా కమిటీ సభ్యులు కావిరి రవి, సిడాం సమ్మక్క చెన్నూర్ ఏరియా నాయకులు పాల్గొన్నారు. ముందుగా సీతారాం ఏచూరి మరణానికి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం. నాయకులు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం దేశంలో మహిళల పై హాత్యచారాలు, హత్యలు పెరిగిపోతున్న కనీస చర్యలు చేపట్టడంలేదు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చింది కానీ అధికారంలోకి వచ్చి 8 నెలలు గడిచిపోయిన నేటికీ చాలా మంది రైతులకు రుణమాఫి చెయ్యలేదు. హక్కు పత్రలున్న భూములకు కూడ బ్యాంక్ ఋణలివ్వడం లేదు. రేషన్ కార్డుతో సంబంధం లేకుండా గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకాలను అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తాము ఇచ్చిన హామీలను అమలు చెయ్యాలని. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ నాయకులు డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఆత్రం శ్రావణ్, సంపత్, సమ్మయ్య, శ్రీకాంత్, మల్లేష్, ఆనంద,

వెంకటీ, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సంతృప్తి

**ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పనుగంటి పర్వతాలు**

**పలు వినాయక మండపాలలో పూజలొ పాల్గొన్న**




**రంగారెడ్డి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నెపు ప్రభు,**

**ప్రజా గొంతుక /తెలంగాణ బ్యూరో**




శంషాబాద్ మున్సిపాలిటీ లోని వెంకటేశ్వర కాలనీలోని బంగారు మైసమ్మ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయకుడు సన్నిధిలో అన్నదాన కార్యక్రమం సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి గణనాథుడిని దర్శించుకున్న ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పనుగంటి పర్వతాలు మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలతోనే సంతృప్తి లభిస్తుందని అన్నారు. శుక్రవారం శంషాబాద్ పట్టణంలోని పలు వార్డులలో గణేష్ మండపాల వద్ద పర్యటించి పూజలొ పాల్గొన్న .రంగారెడ్డి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నెపు ప్రభు పాల్గొన్నారు.అన్నదాన కార్యక్రమాలను చేపట్టారుబంగారు మైసమ్మ యూత్ సభ్యులు శ్రీనివాస్ చారి లడ్డు చారి కుక్కల కన్నరాజు తదితరులు ఉన్నారు

# ప్రణీత్ ఫుడ్ కోర్ట్ ప్రారంభోత్సవం...

**మన సాక్షి గొంతుక / కుత్బుల్లాపూర్/ తెలంగాణ క్రైమ్ బ్యూరో చీఫ్ సురేష్..**





కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారంలో కుత్బుల్లాపూర్ తీన్మార్ మల్లన్న టీం ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డి నూతన మొదలుపెట్టిన ప్రణీత్ ఫుడ్ కోర్ట్ ను తీన్మార్ మల్లన్న స్టూడియోలో న్యూస్ రీడర్ గా ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండే మేనం శ్యామ్ అన్న ముఖ్యఅతిథిగా పాల్గొని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ తీన్మార్ మల్లన్న టీం అధ్యక్షులు దేవేందర్,ప్రధాన సలహాదారుడు గోపాల్ యాదవ్, తీన్మార్ మల్లన్న టీం సహచరుడు సురేష్,మరియు కుటుంబ సభ్యులు వారి మిత్రబృందంతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# వర్ధన్ ఆశ్రమంలో పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ ఆధ్వర్యంలో అన్నదానం

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ**



హనుమకొండ జిల్లా వాసులు గాజుల రవి శోభారాణి గార్ల కుమారుడైన జై ప్రీత్ శౌర్య పుట్టినరోజు సందర్భంగా మానవతా దృక్పథంతో

పట్టణంలోని వర్ధన్ ఆశ్రమంలోని చిన్నారుల మధ్య కేక్ కటింగ్ చేసి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథి రాజన్న మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులే మిన్న అన్న గొప్ప ఆలోచన ఆశయంలో మీరు చేస్తున్న ఈ మంచి కార్యక్రమాలు జనగామ పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ తరపున ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు జోగు భాస్కర్,ఏదునూరి రాజు,కర్రె రాజశేఖర్,జోగు ఉదయ్,సాయి, నరేంద్ర పవన్,నలిన్,మను, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# మహా అన్న ప్రసాద వితరణ

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ టౌన్(సెప్టెంబర్ 13):**



పట్టణంలోని గుండ్లగడ్డ కృష్ణ బావి వద్ద గత 33 సంవత్సరాలుగా వినాయకుని నవరాత్రి ఉత్సవాలు జరుపుకుంటున్నారు. 28 వార్డు ప్రజల ఆరాధ్య దైవంగా కోరిన కోరికలు తీర్చే దైవంగా భావిస్తున్నారు. గణేష్ యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న నవరత్రోత్సవాల్లో భాగంగా శుక్రవారం మహా అన్నప్రసాద దాతలు గుండా సతీష్,కొత్తూరి వాసు,కళ్లెం ఉపేందర్,గట్టు కిరణ్,ఎర్రమల్ల వేణు,చిద్దిరాల బాబురావు,అలాపోయిన సంతోష్,నూర్జాన్ ఎస్ఎస్సి బ్యూటీ పార్లర్ ల సహకారంతో మహా అన్నదాన కార్యక్రమం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణేష్ యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు,దుబాయ్ శ్రీనివాస్,గుజనేని త్రియంబకేష్, చెల్లోజు నవీన్ కుమార్,ఆకుల నరేష్,గోగికర్ శివాజీ,కోయల్ కార్ శేషు,బొల్లం కార్తీక్,నార్ల సాయి, సిరివెల్లి అనిల్,బొల్లం నరేష్, కట్కూరి మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ పై దాడి చేసిన నిందితుడి అరెస్ట్..

**మన సాక్షి గొంతుక పెద్దపెల్లి ప్రతినిధి:**



గురువారం రోజున మధ్యాహ్నం 4 గంటల ప్రాంతంలో పెద్దపల్లి కాలేజ్ గ్రౌండ్ ముందు గల శ్రీ సిద్ధార్థ హాస్పిటల్ డాక్టర్ అయినా కొక్కుల రాజేష్ ను చంపే ఉద్దేశంతో కత్తితో దాడిచేసిన ఎండీ . ఖదీర్ హుస్సేన్,(29) చింతల వాడ, పెద్దపల్లి శుక్రవారం రోజున అరెస్టు చేయనైనది. పెద్దపల్లి ఎస్సై తెలిపిన వివరాల ప్రకారంపెద్దపల్లి కి చెందిన ఎండీ . ఖదీర్ హుస్సేన్, పండ్ల వ్యాపారం చేస్తూ జీవిస్తాడు. అతని యొక్క చిన్న కూతురైన (7) నేలల వయస్సు గల అబిహా, నంజు తో అనారోగ్యానికి గురై ఈనెల 08న సిద్ధార్థ ఆసుపత్రిలో చేరి ఈనెల 10న డిచార్జ్ అయినది. ఆతర్వాత గురువారం రోజున ఉదయం ఆసుపత్రికి ఇంజక్షన్ కోసం రాగా డాక్టర్ మరియు నర్సు లు ఇద్దరు అబీహా కు వైద్యం అందించి, పరిస్తితి విషమించగా, మెరుగైన వైద్యం కోసం డాక్టర్ సూచనా మేరకు కరీంనగర్ లోని స్పర్శ ఆసుపత్రికి తరలించగా మధ్యాహ్నం అందాధా 3.30 గంటలకు, అదే ఆసుపత్రిలో అభిహ మృతిచెందగా, డాక్టర్ మరియు నర్స్ ఇద్దరు నిర్లక్షం గా వైద్యం అందించటం వలనే తన కూతురు చనిపోయిందని కోపంతో డాక్టర్ ని చంపాలనే ఉద్దేశ్యంతో ఖదీర్, కత్తి తీసుకుని డాక్టర్ పై దాడిచేసి గాయపరిచినాడు. నేరస్థుని వద్ద నుండి నేరానికి ఉపయోగించిన కత్తిని స్వాదీనం చేసుకోనైనది. ఎస్సై తెలిపారు.